క్లుప్తంగా

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ చంద్రకళ హెచ్చరిక



భద్ర మెడికల్ షాపులో రికార్డులు పరిశీలిస్తున్న చంద్రకళ

వెల్దుర్తి(తూప్రాన్): మెడికల్ షాపుల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని మెదక్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ చంద్రకళ హెచ్చరించారు. మంగళవారం వెల్దుర్తిలోని శ్రీనివాస, భద్ర మెడికల్ షాపులను ఆమె తనిఖీ చేశారు. హోల్‌సేలర్స్ నుంచి తీసుకున్న వివరాల మేరకు శ్రీనివాస మెడికల్ షాపులో హ్యాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్, భద్ర మెడికల్ షాపులో అబార్షన్ కిట్స్ విక్రయాలకు సంబంధించి రికార్డులు సక్రమంగా లేనట్లు గుర్తించినట్లు తెలిపారు. డాక్టర్స్ ప్రిస్కిప్షన్స్‌తో పాటు కిట్స్ ఎవరెవరికి విక్రయించారు వంటి వివరాలను సంబంధిత దుకాణ నిర్వాహకులు తమకు చూపించలేరన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపామన్నారు. నిర్వాహకులకు షోకాజ్ నోటీసులు అందజేయన్నుట్లు తెలిపారు.

మహిళా కార్మికులను ఇబ్బందులకు గురిచేయొద్దు

ఎస్‌ఐ సుభాష్‌గౌడ్



కార్మికులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మనోహరాబాద్(తూప్రాన్): పరిశ్రమలలో పని చేస్తున్న మహిళా కార్మికులకు సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎస్‌ఐ సుభాష్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని రామాయపల్లి శివారులో గల ఇండస్ మెడికేర్ పరిశ్రమలో తూప్రాన్ డివిజన్ షీ టీంతో కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు పలు అంశాలపై సూచనలు చేశారు. పరిశ్రమలలో పని చేసే మహిళను ఇబ్బందులకు గురిచేసిన, బాధించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మహిళల రక్షణకై షీ టీం కృషి చేస్తుందన్నారు. మహిళలు షీటీం సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఎవరికైనా ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే షీ టీంను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐతో పాటు సిబ్బంది, షీ టీం సభ్యులు పాల్గొన్నారు.

కాళేశ్వరం కాల్వ పనులు ప్రారంభం



కాళేశ్వరం కాల్వ పనులు చేపడుతున్న దృశ్యం

నిజాంపేట(మెదక్): నిజాంపేట మండలం తిప్పనగుళ్లలోని గ్రామంలోని హైదర్ చెరువుకు కాళేశ్వరం ప్రాజెక్టు కెనాల్ కాలువ తెగిపోవడంతో కాల్వను మంగళవారం పునర్నిర్మించారు. పది రోజుల క్రితం కురిసిన వర్షాలకు తెగిపోవడంతో మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి అధికారులు పట్టించుకోవడంలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించడంతో అధికారులు స్పందించి పనులను ప్రారంభించారు.

ఎస్‌టీయూ మండల అధ్యక్షుడిగా సత్యనారాయణ



మండల అధ్యక్ష, కార్యదర్శులను అభినందిస్తున్న ఎస్‌టీయూ నాయకులు

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట ఎస్‌టీయూ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సత్యనారాయణ, సతీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎస్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె పోచయ్య తెలిపారు. మంగళవారం ఎస్‌టీయూ కార్యవర్గ సమావేశంలో నూతన ఎస్‌టీయూ కార్యవర్గం ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వం సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేసేవరకు తమ పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి శివకుమార్, జిల్లా నాయకులు శివప్రసాద్, నరేష్ పాల్గొన్నారు.

మాతృదేవోభవ కిట్ల పంపిణీ

నర్సాపూర్: కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి మాతృదేవోభవ కిట్లను మంగళవారం పట్టణంలోని పలు వార్డులలో పంపిణీ చేశారు. ఆయన వెంట సొసైటీ చైర్మన్ రాజుయాదవ్, పార్టీ నాయకులు మల్లేష్, చిన్న ఆంజిగౌడ్, శ్రీనివాస్‌గుప్తా, లలిత, రవికుమార్, రషీద్, రిజ్వాన్, రవిందర్‌గౌడ్, నగేష్, నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నిధులున్నా.. నిర్మించని ట్యాంకు

- స్థలం లేక ప్రారంభంకాని పనులు
- అమలుకు నోచుకోని అమృత్ జల్ పథకం

నర్సాపూర్: అమృత్ జల్ పథకం కింద నర్సాపూర్ మున్సిపాలిటీకి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చినా ట్యాంకు నిర్మాణానికి నోచుకోవడంలేదు. స్థలం లేదని రెవెన్యూ అధికారులు పనులు ప్రారంభించడంలేదు. అమృత్ 2.0 పథకం కింద మున్సిపాలిటీకి జనవరి నెలలో 11 కోట్ల 90లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. పథకం కింద రెండు నీటి ట్యాంకులు నిర్మించడంతో పాటు పట్టణంలోని అన్ని ప్రాంతాలకు తాగు నీటి సరఫరా చేసేందుకు అవసరమైన చోట పైపులైను ఏర్పాటు చేసి తాగు నీటి సరఫరాను మెరుగుపర్చాల్సి ఉంది.



నర్సాపూర్‌లో నిలిచిన ట్యాంకు నిర్మాణ పనులు

భూమి కేటాయింపులో జాప్యం

అమృత్ జల్ 2.0 పథకం కింద రెండు ట్యాంకులు నిర్మించాల్సి ఉండగా నాల్గవ వార్డు పరిధిలో ఒక ట్యాంకు, పట్టణ శివారులో మరో ట్యాంకు నిర్మించాలని నిర్ణయించారు. నాల్గవ వార్డులో సుమారు ఆరు లక్షల లీటర్ల నీటి సామర్థ్యం ట్యాంకును నిర్మించాలని నిర్ణయించి పనులు చేపట్టారు. కాగా ట్యాంకు పనులు చేపడుతున్న భూమి తనదని ఓ రైతు రావడంతో సర్వే చేయగా సదరు భూమి పట్టా భూమి అని తేలడంతో నిర్మాణ పనులు నిలిపివేశారు. సుమారు మూడు నెలలు గడుస్తున్నా ఇంత వరకు ట్యాంకు నిర్మాణానికి మరో చోట ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు చూపనందున ట్యాంకు నిర్మాణ పనులు ప్రారంభం కావడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఇదిలాఉండగా పట్టణం శివారులో ఏడున్నర లక్షల లీటర్ల సామర్థ్యం నీటి ట్యాంకు నిర్మాణ పనులు చేపట్టగా ట్యాంకు పైకప్పు స్థాయికి పనులు చేరాయి. కాగా సుమారు నెల రోజుల నుంచి ట్యాంకు నిర్మాణ పనులు నిలిపివేశారు.

త్వరలో చర్యలు చేపట్టే అవకాశం



అమృత్ జల్ పథకం ట్యాంకు నిర్మాణానికి భూమి ఎంపిక పూర్తయిందని మున్సిపల్ కమిషనర్ శ్రీరాంచరణ్‌రెడ్డి చెప్పారు. త్వరలోనే భూమి కేటాయించే అవకాశం ఉందన్నారు. వెంటనే నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. పట్టణ శివారులో సైతం ట్యాంకు నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

పలు కాలనీల్లో నీటి సమస్య

మిషన్ భగీరథ పథకం నుంచి అరకొరగా నీటి సరఫరా కావడంతో పలు వార్డులలో నీటి ఎద్దడి నెలకొంది. మరోవైపు పలు కొత్త కాలనీలకు భగీరథ పైపులైను సదుపాయం లేదు. అమృత్ జల్ పథకం పూర్తయితే పట్టణమంతా నీటి సరఫరా జరుగుతుందని స్థానికులు చెబుతున్నారు. ప్రజల తాగు నీటి అవసరాలను గుర్తించి ట్యాంకులు, పైపులైను పూర్తి చేసి నీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రైతులకు ఆమోదయోగ్యంగా పరిహారం

నర్సాపూర్ ఆర్‌డీఓ మైపాల్‌రెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): ట్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నుంచి ఆమోదయోగ్యమైన పరిహారం అందుతుందని నర్సాపూర్ ఆర్‌డీఓ మైపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శివ్వంపేట తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ డివిజన్ పరిధిలో ట్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి 730 ఎకరాల భూసేకరణ చేసినట్లు తెలిపారు. భూములు కోల్పోతున్న రైతులకు బుధవారం నుంచి నోటీసులిచ్చి పరిహారానికి సంబంధించి వివరాలు సేకరిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం ఆర్‌డీఓ స్థాయిలో ఎకరాకు రూ.15 లక్షల పరిహారం ఇస్తున్నట్లు చెప్పారు. చట్ట ప్రకారం కలెక్టర్ పరిధిలో రెట్టింపు పరిహారం (మరో రూ.30 లక్షలు) అందనుందన్నారు. మొత్తంగా ఎకరాకు రూ.45 లక్షల వరకు పరిహారం అందనుందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కమలాద్రి, డిప్యూటీ తహసీల్దార్ షఫీయుద్దీన్, ఆర్‌ఐ కిషన్ ఉన్నారు.



ట్రిబుల్ ఆర్ నోటీసు వివరాలు తహసీల్దార్‌కు అందజేస్తున్న ఆర్‌డీఓ మైపాల్‌రెడ్డి

డ్రోన్ వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా వ్యవసాయ అధికారి దేవ్‌కుమార్

రామాయంపేట(మెదక్): పంట చేలల్లో డ్రోన్‌తో క్రిమి సంహారక మందు పిచికారీ వ్యవస్థ సమర్థవంతంగా పని చేస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి దేవ్‌కుమార్ తెలిపారు. మండలంలోని దామరచెరువులో మంగళవారం డ్రోన్‌తో పిచ్‌కారీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సాంప్రదాయ పద్ధతితో క్రిమి సంహారక మందులు పిచికారీ చేస్తే అధిక సమయంతోపాటు ఎక్కువ నష్టం వాటిల్లుతుందని, దీనితోపాటు రైతు ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. డ్రోన్‌తో పిచికారీ చేస్తే పంటచేలల్లో చీడపీడల నియంత్రణ సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. రైతులు పాత పద్ధతులు విడనాడి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. నానో యూరియా వినియోగం విషయమై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని, అర లీటర్ నానో యూరియా 45 కిలోల యూరియా బస్తాతో సమానమని తెలిపారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు రాజ్‌నారాయణ, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీనివాస్, ప్రవీణ్, ఇఫ్కో ప్రతినిధి చంద్రబాబునాయుడు, సహకార సంఘం సీఈవో నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.



స్ప్రే విధానాన్ని పరిశీలిస్తున్న దేవ్‌కుమార్ తదితరులు

భూ సమస్యలను పరిష్కరించాలి

ఆర్డీఓ రమాదేవి

రేగోడ్(మెదక్): రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలను పరిష్కరించాలని మెదక్ ఆర్డీఓ రమాదేవి అధికారులను ఆదేశించారు. మండల కేంద్రమైన రేగోడ్‌లోని తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి భూ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దత్తరెడ్డి, ఆర్‌ఐ ఫెరోజ్, సిబ్బంది ఉన్నారు.

పర్కిబండలో అటవీ భూముల సర్వే



అటవీ భూమిని సర్వే చేస్తున్న అధికారులు

మనోహరాబాద్(తూప్రాన్): పర్కిబండలో అటవీ భూముల హద్దులు నిర్ణయించడానికి రెవెన్యూ, అటవీ అధికారులు కలిసి మంగళవారం జాయింట్ సర్వే చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్కిబండ శివారులో గల ప్రభుత్వ భూమిని రైతుల నుంచి సేకరించారు. కాగా ఇందులో 72 ఎకరాల మిగులు భూమిని గుర్తించారు. కాగా ఫారెస్ట్ భూమి హద్దులను నిర్ణయిస్తే ఎంత భూమి మిగులుతుంది, అట్టి భూమి ఏ సర్వే నంబర్‌కు చెందిందో గుర్తించడానికి సర్వే చేపట్టామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్‌లు ఆంజనేయులు, శ్రీకాంత్, సర్వే అధికారులు, ఫారెస్ట్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



నారాయణరెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

చేగుంట(తూప్రాన్): బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడిని దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్ మంగళవారం పరామర్శించారు. బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు నారాయణరెడ్డి తల్లి వజ్రమ్మ సోమవారం మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే.. ఇబ్రహీంపూర్‌లోని నారాయణరెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యేతో పాటు పలు గ్రామాల బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి



ఉపాధ్యాయ దినోత్సవంలో ఎంఈఓ

ఉపాధ్యాయ దినోత్సవంలో మెదక్ ఎంఈఓ శంకర్

మెదక్ కలెక్టరేట్: ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా మారి విద్యాబోధన చేయాలని మెదక్ ఎంఈఓ శంకర్ పేర్కొన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో మంగళవారం మెదక్ మండల స్థాయి ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు బోధనలో పెరుగుతున్న శాస్త్ర సాంకేతికతను ఇనుమడింపజేసుకొని విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేయాలన్నారు. అనంతరం మండలస్థాయిలో ఎంపిక చేసిన 38 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి మండల పరిధిలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రేఖ, సుకన్య, సుల్తానా, మల్లేశంతోపాటు వివిధ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేందర్, యూనియన్ బాధ్యులు, మండలంలోని ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు


◆ నిరుపేదలకే ప్రభుత్వ భూమి అందించాలి

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండలం శేరిపల్లి గ్రామ శివారులోని ప్రభుత్వభూమిని నిరుపేదలకు మాత్రమే అందించాలని గ్రామస్తులు తహసీల్దార్ గ్రేసీబాయికి వినతి పత్రం అందించారు. శేరిపల్లి గ్రామ శివారులోని గాడిదగుట్టను ఆనుకుని ఉన్న సర్వే నంబర్ 88లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని చదును చేసుకున్న రైతులకు అందించి ఆదుకోవాలని కోరారు. ఈ భూమిని గ్రామానికి చెందిన కొందరు పెద్దలు దక్కించుకునేందుకు ప్రయతిస్తున్నారని, అలాంటి చర్యలను అడ్డుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, గ్రామ అధ్యక్షుడు భరత్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనర్సింహులు, మాజీ వార్డు సభ్యులు మ్యాకల శ్రీనివాస్, నర్సింహులుగౌడ్ ఉన్నారు.

◆ సీసీ రోడ్డు ప్రారంభం

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని దండుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మల్లన్న దేవాలయం వద్ద సీసీ రోడ్డు పనులను గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మంగళవారం ప్రారంభించారు. రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు వేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం బండారి అశోక్‌కు రూ 42,700 సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. వీరి వెంట నాయకులు ఎలక్షన్‌రెడ్డి, కృష్ణాగౌడ్, సుధాకర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ గౌడ సంఘం అధ్యక్షుడిగా వెంకట్ గౌడ్



కొల్చారం(నర్సాపూర్): మండల గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అప్పాజీపల్లికి చెందిన నాయిని వెంకట్‌గౌడ్ రెండవసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కాగా, వెంకట్‌గౌడ్ ను సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.

◆ 13న మెగాలోక్ అదాలత్

కౌడిపల్లి(నర్సాపూర్): ఈనెల 13న నిర్వహించే జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌ఐ రంజిత్‌రెడ్డి తెలిపారు. కౌడిపల్లి పీఎస్‌లో నమోదైన రాజీపడే వివిధ రకాల కేసులు లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

◆ ఉల్లాస్ ద్వారా నిరక్షరాస్యత నిర్మూలన

చిన్నశంకరంపేట(మెదక్): ఉల్లాస్ పథకం ద్వారా గ్రామాలలో నిరక్షరాస్యతను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు వీవోలు కృషి చేయాలని ఎంఈఓ పుష్పవేణి కోరారు. మంగళవారం చిన్నశంకరంపేట మండల కేంద్రంతో పాటు మిర్జాపల్లి జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన ఉల్లాస్ శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గ్రామాలలో అక్షరాలు రాయడం చదవడం రాయడం రాని వారిని గుర్తించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా అక్షర వికాసం, మార్గదర్శి, కరదీపికలకు వీఓఏలకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఏపీఓ రాములు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

ఎమ్మెల్యే సునీతారెడ్డి, రాజిరెడ్డి



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సునీతారెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే సునీతారెడ్డి తెలిపారు. మండలంలోని ముట్రాజ్‌పల్లిలో సోమవారం గ్యాస్ సిలిండర్ పేలడంతో మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్ ఇల్లు ధ్వంసమై తీవ్ర నష్టం జరిగిన విషయం విదితమే. దీంతో మంగళవారం ఎమ్మెల్యే సునీతారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధితుడికి అండగా ఉంటామన్నారు. నష్టపరిహారం, ఇన్సూరెన్స్ త్వరగా అందచేయాలని హెచ్‌పీగ్యాస్ సేల్స్ మేనేజర్ మధును ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఆర్‌ఐ శ్రీహరి, నాయకులు ప్రవీణ్‌కుమార్, దుర్గారెడ్డి, మన్సూర్, ఎల్లం, అమర్‌సింగ్, సందీప్, తదితరులు పాల్గొన్నారు. అలాగే.. కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి కూడా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశం, శ్రీనివాస్‌గౌడ్, కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



బొడ్మట్‌పల్లిలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నాయకులు



మనోహరాబాద్(తూప్రాన్): ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

టేక్మాల్(మెదక్): ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోటంగారి యాదమ్మ, శంకరయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ సుజాత మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైందన్నారు. గతేడాది పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత రావడం వెనుక ఉపాధ్యాయుల కృషి ఉందన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు సత్కరించారు. కార్యక్రమంలో అల్లాదుర్గం ఎంఈఓ ధనుంజయ గౌడ్, పీఆర్టీయూ జిల్లా మాజీ అధ్యక్షుడు రాందాస్, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు స్వప్న, ఉపాధ్యాయులు కృష్ణ, లత, అశోక్, నాగరాణి, దశరథ్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో భాగంగా మంగళవారం మండలంలోని గౌతోజిగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో గ్రామస్తులు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ రేణుకుమార్ ఆధ్వర్యంలో హెచ్‌ఎం శ్రీనుబాబు, ఉపాధ్యాయులు గురివి నాయుడుతో పాటు అంగన్‌వాడీ టీచర్ కవితలను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. ఉపాధ్యాయుల ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు.



కొల్చారంలో ఉపాధ్యాయులకు సన్మానం

కొల్చారంలో..

కొల్చారం (నర్సాపూర్): మండల మండల పరిషత్ సమావేశం మందిరంలో మంగళవారం గురుపూజోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈఓ సత్యనారాయణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తహసీల్దార్ శ్రీనివాస్ చారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని, విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులతో ఉందన్నారు. అనంతరం మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల గుర్తించిన 33 మందిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రంగంపేట, కొంగోడ్, కొల్చారం ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి, రామేశ్వరం ప్రసాద్, రేవతి, ఉపాధ్యాయుల సంఘాల నాయకులు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

హవేళీఘణాపూర్(మెదక్): మండల పరిధిలోని దూప్‌సింగ్ తండావాసులకు లయన్స్‌క్లబ్ ఆఫ్ మెదక్ మంజీర ఆధ్వర్యంలో దాదాపు 70 మంది కుటుంబాలకు మంగళవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మెదక్, కామారెడ్డి జిల్లాలో వరద బాధితులకు తమ క్లబ్ అండగా నిలుస్తుందన్నారు. త్వరలోనే మరిన్ని కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో బసవేశ్వరరావు, గంప రమేష్, వైస్ గవర్నర్ నర్సింహరాజు, ప్రవీణ్, పద్మావతి, సూర్యనారాయణ, నాగరాజు, కిషన్‌గుప్తా, లయన్స్ క్లబ్ మెదక్ మంజీరా అధ్యక్షులు వనపర్తి వెంకటేశం, కార్యదర్శి వెంకటరమణ, రాజు, నీలకంఠం, డాక్టర్ పి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న లయన్స్ సభ్యులు జనార్దన్‌రెడ్డి, క్లబ్ సభ్యులు

అక్షరాస్యత పెంచడమే లక్ష్యం

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో అక్షరాస్యత పెంచడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు, సెర్ప్ వీఓఎలు కృషి చేయాలని ఎంఈఓ వెంకటేశం అన్నారు. మంగళవారం జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉల్లాస్-నవభారత సాక్షారత సమావేశంలో ఆయన మాట్లాడారు. 15 ఏళ్ల పైబడిన వారందరికి చదువు నేర్పించాలని, ఎస్సెస్సీ, ఇంటర్ మధ్యలో వదిలేసిన వారికి ఓపెన్‌స్కూల్‌లో చేర్పించాలని సూచించారు. వాలంటీర్ల సహకారంతో విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఏపియం అశోక్, హెచ్‌ఎం శేఖర్, ఆర్పీలు సుజిత్, వెంకటేశం తదితరులున్నారు.



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

రిటైర్డు ఉద్యోగుల కార్యవర్గం

టేక్మాల్(మెదక్): టేక్మాల్ మండల రిటైర్డు ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జగదీష్‌చంద్ర మాట్లాడుతూ.. ప్రభుత్వం నూతన పీఆర్సీని ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలకు ఇవ్వాలన్నారు. మండల రిటైర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా కె.నారాయణ, కార్యదర్శిగా సెక్రటరీగా శంకర్‌రావు, ఫైనాన్స్ సెక్రటరీగా నర్సింలు, వైస్ ప్రెసిడెంట్‌గా పుష్పాబాయి, జాయింట్ సెక్రటరీగా అబ్రహం, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాణి, శ్రీశైలంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి జిల్లా అధ్యక్షుడు శుభాకాంక్షలు తెలిపారు.



నూతన కార్యవర్గం

వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిసిన జగదీశ్వర్‌గుప్తా

సిద్దిపేటఅర్బన్: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తడక జగదీశ్వర్‌గుప్తా మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం తాడేపల్లిగూడెంలోని స్వగృహంలో జగదీశ్వర్‌గుప్తా దంపతులు, కుటుంబ సభ్యులతో వైఎస్ జగన్‌ను కలిశారు.